सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
Central Bank of India
CENTRAL TO YOU SINCE 1911

ప్రాంతీయ కార్యాలయం, కోఠి, హైదరాబాద్-500 195

# "సఫాయి కర్మచారి -కమ్ సబ్ - స్టాఫ్" నియామకం

చంద్రముఖి, నారిమన్ పాయింట్, ముంబాయిలో తన ప్రధాన కార్యాలయం కలిగి ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ''సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా'' దిగువ అర్హతలు కలిగిన భారత జాతీయుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. అభ్యర్థులు ఈ ప్రకటనకు జతపరచిన నిర్ణీత ఫార్మెట్‌లో నేరుగా దరఖాస్తు చేయవచ్చును. SC/ST/OBC/మాజీ-సైనికోద్యోగుల కోసం రిజర్వేషన్ సంబంధిత రాష్ట్రాలు (ఆంధ్రప్రదేశ్)కు వర్తించే రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఉంటుంది. **ప్రాంతీయ కార్యాలయాల వారీగా దరఖాస్తు చేసుకొనవలసిన జిల్లాలు, ఖాళీల సంఖ్య : (1) హైదరాబాద్ రీజియన్ : ఖాళీల సంఖ్య: సఫాయి కర్మచారి (SSK)-62, సబ్ స్టాఫ్ (SS)-37 = 99- జిల్లాలు : 1. హైదరాబాద్, 2. రంగారెడ్డి 3. మహబూబ్‌నగర్, 4. మెదక్, 5. నిజామాబాద్, 6. కరీంనగర్, 7. ఆదిలాబాద్, 8. వరంగల్, 9. ఖమ్మం, 10. నల్గొండ, 11. కర్నూలు మరియు 12. అనంతపూర్-దరఖాస్తు చేయవలసిన చిరునామా : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (R.O.), బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్- 500 195. (2) విజయవాడ రీజియన్ ఖాళీలు : సఫాయి కర్మచారి (SSK)-45, సబ్ స్టాఫ్ (SS)-09-జిల్లాలు : 1. కృష్ణా, 2. గుంటూరు, 3. ప్రకాశం, 4. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, 5. చిత్తూరు, 6. కడప. దరఖాస్తు చేయవలసిన చిరునామా : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (R.O.), బెంజ్ సర్కిల్, విజయవాడ-520 008. (3) విశాఖపట్నం రీజియన్ ఖాళీలు : సఫాయి కర్మచారి (SSK)-40, సబ్ స్టాఫ్ (SS)-13-జిల్లాలు : 1. తూర్పు గోదావరి జిల్లా, 2. పశ్చిమ గోదావరి జిల్లా, 3. విశాఖపట్నం, 4. శ్రీకాకుళం, 5. విజయనగరం-దరఖాస్తు చేయవలసిన చిరునామా : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (R.O.), సీతమ్మపేట, విశాఖపట్నం -530 016.**

**అర్హతా ప్రమాణాలు : విద్యార్హత:** కనీసం ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణత లేదా తత్సమానం. బ్యాంక్ సర్వీస్‌లో అధిక అర్హతకు ఎటువంటి రాయితీ, వెయిటేజీ ఉండదు.

అభ్యర్థి అతని ఉన్నత అర్హత ఆధారంగా అధిక ఉద్యోగం కోసం ఏదేని తదుపరి ప్రమోషన్ కొరకు క్లెయిమ్ చేయరాదు. కృతార్థుడైన అభ్యర్థి అతని/ఆమె ఉన్నత విద్యార్హతతో నిమిత్తం లేకుండా సఫాయి కర్మచారి కమ్ సబ్‌స్టాఫ్ మరియు/ లేదా సబ్ స్టాఫ్ ఉద్యోగానికి మాత్రమే నియమించబడతారు.

**వయసు :** కనీస వయోపరిమితి 31-10-2012నాటికి 18 సంవత్సరాలు నిండి ఉండాలి. గరిష్ఠంగా 26 సంవత్సరాలు ఉండాలి. SC/ST అభ్యర్థులకు తదుపరి 5 సంవత్సరాలు, OBC అభ్యర్థులకు 3 సంవత్సరాలు, వికలాంగులకు (పర్సన్స్ విత్ డిజెబిలిటీస్ ( PWDs))కు 10 సంవత్సరాలు, వితంతువులకు, విడాకులు తీసుకున్న మహిళలకు, చట్టపరంగా విడిపోయిన మహిళలకు 9 సంవత్సరాలు వయో సడలింపు ఉంటుంది. (తమ భర్త నుండి విడిపోయి తిరిగి వివాహం చేసుకోని జనరల్ అభ్యర్థినిలకు 35 సం॥రాలు, OBCలకు 38 సం॥రాలు, SC/ST అభ్యర్థినిలకు 40 సం॥రాలు గరిష్ఠ వయోపరిమితికి లోబడి ఉంటుంది.)

అర్హత ప్రమాణాలు నెరవేర్చే సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తాత్కాలిక పద్ధతిపై పనిచేసిన అభ్యర్థులు దిగువ సఫాయ్ కర్మచారి -కమ్- సబ్‌స్టాఫ్'' మరియు/లేదా ''సబ్‌స్టాఫ్'' ఉద్యోగానికి దరఖాస్తు చేయవచ్చును.

నిబంధనలన్నింటినీ నెరవేర్చుటకు లోబడి క్రొత్త అభ్యర్థులతోపాటు ఫుల్‌టైం ప్రాతిపదికమీద (అర్హత ప్రమాణాల ప్రకారం) :

ఎ) అట్టి తాత్కాలిక/క్యాజువల్ వర్కర్ సబార్డినేట్ క్యాడర్ (సఫాయ్ కర్మచారిగా కలిపి) నియమించబడి ఉండాలి మరియు 12 నెలల నిరంతర కాలంలో కనీసం 45 రోజులు సర్వీస్ చేసి ఉండాలి.

బి) తాత్కాలిక/క్యాజువల్ వర్కర్‌గా వారు ప్రారంభంలో నియమించబడినపుడు అభ్యర్థి వయసు 18 నుండి 26 సంవత్సరాల మధ్య ( నియమాల ప్రకారం అర్హతగల కేటగిరీలలో సడలించబడును) ఉండాలి.

సి) ఈ సెటిల్‌మెంట్ తేదీ నాటికి అభ్యర్థి వయసు కేటగిరీల (అనగా SC/ST/OBC/GEN)తో సంబంధం లేకుండా 45 సం॥రాలు మించని వారై ఉండాలి.

డి) 12 నెలల నిరంతర కాలంలో కనీసం 45 రోజుల కొరకు తాత్కాలిక/క్యాజువల్ పద్ధతిన బ్యాంకులో పనిచేసినట్లు అతని/ఆమె క్లెయిమ్‌కు మద్దతుగా బ్యాంక్‌కు అంగీకారయోగ్యమైన సంతృప్తికరమైన రుజువును అభ్యర్థి దాఖలు చేయాలి.

ఇ) అభ్యర్థిచే ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ వద్ద ఉపాధి కల్పన కోసం రిజిస్ట్రేషన్‌కు ప్రాధాన్యత ఉంటుంది. అయితే అది ఆవశ్యకం కాదు. ఆమేరకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీల వద్ద చెల్లుబాటు అగు రిజిస్ట్రేషన్‌గల అభ్యర్థులు దీనికి సంబంధించి తగు విధంగా అటెస్ట్ చేసిన కార్డులు/రుజువును ఈ సెటిల్‌మెంట్ నిబంధనల మేరకు ఉద్యోగం కోసం దరఖాస్తు చేసేటప్పుడు జతచేయాలి.

ఎఫ్) బ్యాంకులో శాశ్వత ఉపాధి కోసం విలీనం కోరుతూ కోర్టులు/ALC/RLC/CGIT మొ॥వాటిల్లో ఏ అభ్యర్థి అయినా ఇప్పటి వరకు దావాలు దాఖలు చేసి ఉన్నట్లయితే తుది పరిష్కారం కోసం అట్టి దావాలు ఇప్పటికీ అపరిష్కృతంగా ఉంటే, సంబంధిత ఉద్యోగానికి నిర్ణీత అర్హతా ప్రమాణాల ప్రకారం ఇతరత్రా అర్హమగుటకు లోబడి ''సఫాయ్ కర్మచారి - కమ్- సబ్‌స్టాఫ్'' మరియు/లేదా ''సబ్‌స్టాఫ్'' ఉద్యోగం కోసం ఈ సెటిల్‌మెంట్‌కు అనుగుణంగా వారు పాల్గొనేందుకు అనుమతించబడే నియామక ప్రక్రియలో పాల్గొనేందుకు దరఖాస్తు చేసే ముందు వివిధ న్యాయస్థానాల సమక్షంలో వారు దాఖలు చేసిన అట్టి దావాలు ఇష్టపూర్వకంగా మరియు షరతులు లేకుండా అట్టి అభ్యర్థులు ఉపసంహరించుకొనుటకు లోబడి ఇది ఉంటుంది. ఇందుకు ఈ నియామక ప్రక్రియ ఫలితాలకు అతడు/ఆమె కట్టుబడి ఉంటామని హామీతోపాటు డిక్లరేషన్ ఇవ్వాలి.

జి) పైదానితో సంబంధం లేకుండా, తదుపరి ప్రక్రియ జరిగేటప్పుడు ఏఅభ్యర్థి నైనా చేర్చమని, పరిశీలించమని బ్యాంకును ఆదేశిస్తూ ఏ ట్రిబ్యునల్/కోర్టులు అయినా నిర్ణయించడం/తీర్పుచెప్పడం జరిగితే అట్టి అభ్యర్థులు ఈ పరిష్కారం క్రింద వయస్సు, పొందుపరచిన ఇతర అర్హతాప్రమాణాలతో సంబంధం లేకుండా పరిష్కారంకు అనుగుణంగా తీసుకునే ఇంటర్వ్యూ ప్రక్రియకు పరిశీలించబడి, అనుమతించబడతారు. అయితే ఇంటర్వ్యూ సమయంలో వయస్సు ఎట్టి పరిస్థితులలోను 60 సం॥రాలకు మించరాదు.

పై ఉద్యోగానికి నిర్ణీత ఫార్మెట్ దీనితో జతపరచబడినది.

**దరఖాస్తు స్వీకరణకు ఆఖరి తేది: 21-11-2012**

**దరఖాస్తులు పంపవలసిన చిరునామా, ఈ ప్రకటన మరియు ఫార్మెట్ డౌన్‌లోడ్ చేసుకోవటానికి దర్శించండి మా వెబ్‌సైట్ : centralbankofindia.co.in**

తేది: 06-11-2012 ప్రదేశం : హైదరాబాద్ | **సం/- జనరల్ మేనేజర్ (HRD)**